నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
31 మార్చి
2024
పేజీలు 9

అమరావతి
గుంటూరు, కృష్ణా

డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్‌లకు
## పకడ్బందీ ఏర్పాట్లు

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



వివరాలు 2లో

లైసెన్స్ గన్స్, తుపాకులు
## అప్పగించాలి



వివరాలు 2లో...

## వాలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయించొద్దు

ఎన్నికల కమిషన్ ఆదేశం

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచన



2



# మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి

**ఇంజనీరింగ్, సైన్స్ విద్యార్థినులతో మాట్లాడుతూ డాక్టర్ పెమ్మసాని : పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 'కిరణ్ మజుందర్ షా, ఇంద్రనూయి వలె మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలి.' అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెద పలకలూరు లోని విజ్ఞాన్ నిరుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్సెస్ ఫర్ ఉమెన్ కాలేజీలో శనివారం జరిగిన పరిచయ కార్యక్రమానికి డాక్టర్ పెమ్మసాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు భవిష్యత్తులో ఏ బాధ్యతలు చేపట్టిన ప్రతి అంశంలోను నెంబర్ వన్‌గా ఎదగాలని సూచించారు. తాను ఈరోజు ఇంత హుందాగా ఉండడానికి తన తల్లి, భార్య ప్రధాన కారణమని తెలిపారు. 2

# ఏపీలో.. టెట్ ఫలితాలు

**డీఎస్సీ పరీక్షలు వాయిదా**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఉపాధ్యాయ నియామక పరీక్ష(డీఎస్సీ)ను షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తారా? వాయిదా వేస్తారా? అనే సందిగ్ధతకు ఈసీ తెరదించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకు టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని మిగతా 2లో...



మండల, గ్రామస్థాయి కమిటీలు నియమాకం

కలెక్టర్ ఆదేశాలతో చర్యలకు తెర తీసిన రెవెన్యూ సిబ్బంది

నేటి దినపత్రిక సూర్య పత్రిక వరుస కథనాలతో ఉన్నతాధికారులు స్పందన

• 2లో..

మట్టి తోలకాలపై
# ఉక్కుపాదం

పులిచింతల నుండి
## ఏప్రిల్ 6న కాలువలకు నీరు

జిల్లాలో కాలువల శివారు ప్రాంతాలకు నీరు చేరేలా, చెరువులు నిండేలా చర్యలు తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు

2 లో



## డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్‌లకు పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శనివారం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఆర్వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంను సందర్శించి.. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను పరిశీలించారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, ఈవీఎం కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అవసరానికి అనుగుణంగా టేబుళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సిబ్బందికి తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేయాలని, ఇందుకు ఇన్‌ఛార్జ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్‌లకు కూడా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

## లైసెన్స్ గన్స్, తుపాకులు అప్పగించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** శనివారం సాయంత్రం కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీతో కలసి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ గన్స్ అప్పగించడంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నోటిషికేషన్ వెలువడిన వెంటనే యజమానులు తమ లైసెన్స్ తుపాకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించవలసి ఉంటుందన్నారు. తుపాకి లైసెన్స్ ఉన్న వారి జాబితా ఇప్పటికే పోలీస్ శాఖాధికారులు సిద్ధం చేయడం జరిగిందని, వారందరికి లైసెన్స్ గన్స్ ఉపయోగించడంపై సమాచారం పంపించడం జరిగిందన్నారు. సరెండర్ చేసిన తుపాకులు ఎన్నికలు ముగిసిన తరువాత సంబంధిత లెటర్ చూపించి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. లైసెన్స్ తీసుకున్న వారు వీలైనంత త్వరగా తుపాకులను సరండర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సల్కి నిసికేస్, డిఆర్‌ఓ పెద్ది రోజా, ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయించొద్దు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఎన్నికల వేళ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను పక్కన పెట్టింది. వారితో నగదు పంపిణీ చేయించవద్దని సీఈవో ముకేశ్ కుమార్‌మీనా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు వాలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్ డిపాజిట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగదు పంపిణీ పథకాల్లో ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని సూచించారు. నగదు పంపిణీలో వాలంటీర్ల పాత్ర లేకుండా చూడాలని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ నేతృత్వంలోని "సిటిజన్ ఫర్ డెమోక్రసీ" (సీఎఫ్‌డీ) హైకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. సీఎఫ్‌డీ ఫిర్యాదును కూడా పరిగణనలోకి తీసుకున్నామని ఈసీఐ తెలిపింది.

## 4,5,6,7 వార్డులకు తీరిన తాగునీటి కొరత



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ పరిధిలో 4 వార్డులకు తాగు నీటి కొరత తీరినట్టేనని పంచాయితీ సర్పంచ్ గొరుముచ్చు ఉమా అన్నారు. శనివాసరం లాకుల సమీపంలోని నాగాయలంక, కోడూరు పంటకాలువల మధ్యలో నూతనంగా బోర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి బోర్ పనులు పూర్తి చేశారు. ఈ బోర్ పనులు పూర్తి కావడంతో సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వేసవిలో భూగర్భజలాలు అడుగంటుతూ ఉంటాయని ఈ అడుగంటటంతో పూర్తి స్థాయిలో బోరు నీరు రాకపోవడంతో గ్రామస్థులకు తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని ముందస్తుగానే నీటి కొరతను అధిగమించేందుకు బోర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈబోర్ ద్వారా వాటర్ ట్యాంక్‌కు నీరు ఎక్కించి 4,5,6,7 వార్డులకు తాగు నీటిని ఆదివారం నుండి పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు.

# మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి



(మొదటిపేజీ తరువాయి)

అతి తక్కువ మంది మహిళలు మాత్రమే దేశంలో ప్రెసిడెంట్ స్థాయికి వెలగ లుగుతున్నారని, ఒకవేళ వెళ్లిన ఎక్కువ చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా మాట్లాడారు. ఓటు హక్కు తొలిసారి ఉపయోగించుకునే ముందు మహిళలు ఒక్కసారి ఆలోచించి అభివృద్ధికి ఉపయోగపడే నాయకులను ఎన్నుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కును ఎన్టీఆర్ అందిస్తే చంద్రబాబు నాయుడు మహిళా సాధికారికతను అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి కొ్రపాటి నాగేశ్వరరావు, ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కూర్మనాథం తదితరులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం : బంగారు వర్తక, వ్యాపారులతో డాక్టర్ పెమ్మసాని**

పండ్ల మార్కెట్, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని స్థానిక లాలాపేట్, పండ్ల మార్కెట్, బంగారపు కోట్ల బజార్ తదితర ప్రాంతాల్లో పెమ్మసాని, తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ తో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు వర్తక వ్యాపారులను కలిసిన ఆయన టీడీపీ ప్రభుత్వం వస్తే ఏం చేయదల్చుకుంది అన్న అంశంపై అందరికీ అవగాహన కల్పించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ లోని పథకాలను అందరికీ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుంటూరులో పలు సమస్యలు ఉన్నాయని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో టెట్ ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా శనివారం ఆదేశించారు. హైకోర్టు ఆదే శాల మేరకు ఇప్పటికే డీఎస్సీ షెడ్యూల్‌ను మార్చిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 వరకు నిర్వహిస్తామని ఇటీవల ప్రకటించారు. పరీక్ష కేంద్రాల ఎంపికకు ఈ నెల 20 నుంచి ఐచ్ఛికాలు నమోదు చేసుకోవాలని, 25 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కానీ, ఇంతవరకు వెబ్‌సైట్‌లో పరీక్ష కేంద్రాల ఎంపికకే అవకాశం ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో శనివారం సీఈవో ప్రకటనతో అభ్యర్థుల ఉత్కంఠకు తెరపడింది. మరోవైపు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలను మార్చి 14నే విడుదల చేయాల్సి ఉండగా ఇంతవరకు విడుదల చేయలేదు. (ఏపీ టెట్ రిజల్ట్ 2024) ఈసీ నిర్ణయం మేరకు కోడ్ ముగిసే వరకు టెట్ ఫలితాల కోసం ఎదురు చూడాల్సిందే. దాదాపు ఐదేళ్ల పాటు కాలయాపన చేసిన వైకాపా సర్కార్ కేవలం ఎన్నికలకు కొన్ని నెలల ముందు హడావుడిగా టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు ఇవ్వ డంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రిపేర్ కావడానికి కూడా తగిన సమయం కూడా ఇవ్వకుండా తొలుత డీఎస్సీ షెడ్యూల్ రూపొందిం చగా.. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఆక్షేపిస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో రీషెడ్యూల్ చేసిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలన్న ఏకైక లక్ష్యంతోనే కేవలం ఎన్నికలకు ముందు హడావుడిగా ప్రణాళిక లేని రీతిలో నోటిఫికేషన్లు ఇవ్వడంతో తాము ఇలాంటి గందరగోళానికి గురికావాల్సి వచ్చిందంటూ పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## పులిచింతల నుండి ఏప్రిల్ 6న కాలువలకు నీటి విడుదల



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్య ఏర్పడకూడదని, అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టరేట్లోని వారి చాంబర్లో ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించి కాలువలకు నీటి విడుదల, వేసవిలో తాగునీటి సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీన పులిచింతల నుండి తాగునీటి కోసం నీరు విడుదల చేస్తున్నారన్నారు. జిల్లాకు అవి చేరేటప్పటికీ మూడు నాలుగు రోజులు పట్టవచ్చని అన్నారు. జిల్లాలో ముఖ్యంగా బందరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, నాగాయలంక, కోడూరు వంటి శివారు ప్రాంతాలకు కాలువల ద్వారా నీరు చేరేలా, కాలువలు శుభ్రంగా సిద్ధంగా ఉంచాలన్నారు. శివారు ప్రాంతాల గ్రామాల్లో తాగునీటి చెరువులు నిండేలా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాలువలకు నీటిని వదిలినప్పుడు ఆ నీటిని ఇతర అవసరాలకు మళ్లించకుండా కేవలం తాగునీటికే వినియోగించేలా కాలువలపై రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ సంబంధిత శాఖల సిబ్బందితో పహారా బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో ఎక్కడ తాగునీటి సమస్య రాకూడదన్నారు. అందుకు అనుగుణంగా పట్టిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ.టి జె హెచ్ ప్రసాద్ బాబు, డిపిఓ నాగేశ్వర నాయక్, డ్రైనేజీ ఈఈఆర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ డిఈ మురళి పాల్గొన్నారు.

# మట్టి తోలకాలపై ఉక్కుపాదం

**మండల, గ్రామస్థాయి కమిటీలు నియమాకం.**

**కలెక్టర్ ఆదేశాలతో చర్యలకు తెర తీసిన రెవెన్యూ సిబ్బంది**

**నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో**

**ఉన్నతాధికారులు స్పందన**



**కృత్తివెన్ను మార్చి 30 మేజర్ న్యూస్ :** కలెక్టర్ ఆదేశానుసారం అక్రమ మట్టి తరలింపు పై అధికారులు చర్యలు చేపట్టారు. గత కొంతకాలంగా మండలంలో యదేచ్ఛగా అక్రమ మట్టితోలకాలు నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు విధితమే. పలుమార్లు నేటి దినపత్రిక సూర్య పలు కథనాలతో అధికారి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూనే ఉంది. దీనిపై జిల్లా కలెక్టర్ పి రాజబాబు మండలం పై ప్రత్యేక శ్రద్ధ నిలిపారు. శనివారం మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి



మట్టి తోలకాలపై చర్యలు చేపట్టారు. తాహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ఐదుగురితో మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేసి, మట్టి తరలిస్తే చర్యలు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో వీఆర్వో ఆధ్వర్యంలో నలుగురు సభ్యుల తో కమిటీ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎవరైనా మట్టి తోలకాల నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సుందర్ సింగ్ హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఎవరు మట్టి తరలించకూడదని ఆదేశాలు ఇచ్చారు. గ్రామస్థాయిలో ఎవరైనా మట్టి తోలకాల నిర్వహిస్తే సంబంధిత విఆర్ఓ కమిటీ సభ్యులు విచారణ చేసి మండల కమిటీకి నివేదిక అందించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ అనధికార స్థలాలు, పొలాలు స్థలాలుగా మారిపోతున్న పరిస్థితులను ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి ఈ విధమైన చర్యలు చేపట్టడం హర్షనీయమని మండల ప్రజలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

# అంచలంచలుగా ఎదుగుతున్న యువ నాయకుడు కలపాల కిరణ్



**గన్నవరం, మార్చి 30, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు టిడిపిలో సురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్ర రాజకీయాల్లోనూ, గన్నవరం రాజకీయంలోనూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సిబిఎన్ ఫోరం ద్వారా చంద్రబాబు నాయుడు దైవం అంటూ... సిబిఎన్ పోరం వైస్ ప్రెసిడెంట్గా, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడిగా గ్రామస్థాయి నుంచి, రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం నిర్విరామంగా కష్టపడుతూ, అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్నారు కలపాల కిరణ్. కలపాల కిరణ్ ప్రముఖ టీవీ ఛానల్ అన్నింటిలో పార్టీ తరపున డిబేట్లో పాల్గొంటూ, పార్టీ సిద్ధాంతాలు పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి లోతుగా తీసుకుని వెళ్లడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నారు. సిబిఎన్ పోరం తరపున అమెరికా వెళ్లి ప్రభాస ఆంధ్రులు ఎక్కడెక్కడ అయితే ఉన్నారో వారికి ఆంధ్రప్రదేశ్లో 2024 జరగనున్న అసెంబ్లీ ఎలక్షన్లో టిడిపిని గెలిపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారికి వివరించడం జరిగింది. హైదరాబాదు లోని నాన్ లోకల్ ఓట్లు గురించి చంద్రబాబు అరెస్ట్ అయిన సమయంలో మాదాపూర్ గచ్చిబౌలి హైటెక్ సిటీ అనేక ప్రదేశాలలో చంద్రబాబుకు మద్దతుగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు దైవం అంటూ లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ యువ నాయకుడు తెరమీదకు రావటం టిడిపికి ఒక రకమైన బలమే కాక ఒక రకమైన సంతోషించవలసిన విషయం కూడా ఉంది. గన్నవరం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు చేదోడు వాదోడుగా నిలుస్తూ, ఏప్రిల్ 4 నుంచి సిబిఎన్ పోరం ద్వారా గన్నవరం తో కలుపుకుని 14 నియోజకవర్గాల్లో పర్యటించి టిడిపిని అధికారం లోకి తీసుకురావడానికి, టిడిపి విజయానికి బాటలు వేయడానికి రంగం సిద్ధం చేశారు కిరణ్. గతంలో కలపాల కిరణ్ 2009 నుంచి 2014 వరకు పిఎస్ఎన్యు రాష్ట్ర సెక్రటరీగా, 2009 నుంచి 2014 వరకు మ్యానిఫెస్టో అనుబంధంగా టింగ్ టాంక్ కమిటీ లో పనిచేశారు. అక్షరా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన గ్రామంలో నిరుపేదలకు మంచి, చెడుల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ కాకతీయ హిల్స్లో కాకతీయ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రెజరర్ గా మాదాపూర్ లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం రానున్న ఎలక్షన్ లో టిడిపిని అధికారంలో తీసుకురావడానికి నిర్విరామంగా పనిచేస్తున్నారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల సిబ్బందికి శిక్షణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నియోజకవర్గంలోని 6 మండలాల నుండి 604 పి.ఓ, అసిస్టెంట్ పి.ఓ లను రెండు బ్యాచ్లుగా ఉదయం, సాయంత్రం శిక్షణ ఇచ్చారు. పి.ఓ విధులు, ఎ.పి.ఓ విధులను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి బాల సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ కె నాగమల్లేశ్వరరావులు పర్యవేక్షించారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం 31వ డివిజన్ శారదనగర్లో ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం రాగానే తక్షణమే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ రాష్ట్ర రూపురేఖలు మార్చాలంటే తెలుగుదేశం, జనసేన, ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావాలని తెలియజేశారు. 2014-19 మధ్యకాలంలో రూ.1800కోట్లతో మచిలీపట్నాన్ని అభివృద్ధి చేసుకోగలిగామన్నారు. ఈసారి తెలుగుదేశాన్ని గెలిపిస్తే మచిలీపట్నాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ తెదేపా జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మచిలీపట్నం పార్లమెంట్ కూటమి జనసేన అభ్యర్థిగా బాలశౌరి



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం బాలశౌరి పేరును అధికారికంగా ప్రకటించింది. అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఆశావహులు అధికంగా ఉండటంతో అక్కడ సర్వే చేస్తున్నామని, సర్వే రిపోర్టు ఆధారంగా అక్కడ అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## 38వ వారం కొనసాగిన అన్నసంతర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసైనికుల ఆద్వర్యంలో అన్నసంత ర్పణ కార్యక్రమం 38 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆద్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 38 వ శనివారం అప్పికట్ల రామారావు పేరు మీద వారి కుమారుడు అప్పారావు ఆర్థిక సహకారంతో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదివాడ కుటుంబరావుతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

## ఎన్డీయే కూటమి కలయిక వైసీపీ నేతలకు మింగుడుపడటం లేదు




**నందిగామ, మార్చి 30, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్లో శనివారం నాడు ఎన్డీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, జనసేన పార్టీ సమన్వయ కర్త తంబళ్లపల్లి రమాదేవి,బీజేపీ,తెదేపా,జనసేన నేతలతో కలిసి ఎన్డీయే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఎన్డీయే కూటమిలో మూడు పార్టీల వారు బూత్ స్థాయి వరకు వెళ్లి ప్రతి విషయం ప్రజానీకానికి చేరవేసే సారథులుగా పని చేయాలి.ఏప్రిల్ ఒకటి ఉదయం 9 గంటలకు కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామము నుంచి ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. ఒకటవ తారీఖు నందిగామ పట్టణం కాకాని నగర్ మన కార్యాలయంలో సాయంత్రం 5 గంటలకు తెలుగుదేశం పార్టీ,బీజేపీ పార్టీ,జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం కలదు దీనికి ఎన్డీయే కూటమి నేతలు అందరూ తప్పక హాజరు కాగలరు.ఈ అరాచక పాలనకు చరమగీతంపాడవలసిన సమయం ఆసన్నమయ్యింది.ప్రతి ఒక్కరు యుద్ధ సైనికులులా పోరాడుదాం. ఎన్డీయే కూటమిని రాష్ట్రవ్యాప్తంగా గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములకు టెండర్ కం బహిరంగ వేలం

**నందిగామ, మార్చి 30, మేజర్ న్యూస్ :** మండలంలోని దామలూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాలకు సంబంధించిన 98.92 భూములకు ఏప్రిల్ 6తేదీ శనివారం దేవాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన దాములూరు గ్రామంలోని 7.26 సెంట్ల భూమికి ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో భూపాల్ తెలిపారు. శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయా ప్రాంగణంలో ఏప్రిల్ 6 ఆరో తేదీ శనివారం ఉదయం 11 గంటలకు సంగమేశ్వర స్వామి ఆలయానికి చెందిన దాములూరు గ్రామం శివారులోని 64.73 సెంట్లు, తొర్ర గుడిపాడు గ్రామ శివారులోని25.23 సెంట్లు, వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామ శివారులోని 1.70 సెంట్ల భూములకు జరిగే టెండర్ కం బహిరంగ వేలం పాటలు ఆసక్తి గల రైతులు పాల్గొనవచ్చునని ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు.

## కొత్త ఏసీ రేంజ్ను ఆవిష్కరించిన పానసోనిక్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ సాంకేతికత కంపెనీ అయిన పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా, రాష్ట్ర మార్కెట్లో 2024 శ్రేణి కొత్త ఎయిర్ కండిషనర్లను ప్రవేశపెట్టింది. విస్తృత శ్రేణి 1.0, 1.5, 2.0 టన్నుల మోడల్స్ లో.. మొత్తం 60 మోడల్స్ ను కలిగి ఉంది. తాజా శ్రేణి ఎయిర్ కండిషనర్లు ఇప్పుడు అన్ని ప్రధాన రిటైల్ అవుట్లెట్లు, ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లు, పానసోనిక్ బ్రాండ్ స్టోర్లో అందుబాటులో ఉన్నాయి. పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ ఇండియా పీఎంఐఎన్ ఎయిర్ కండీషనర్స్ గ్రూప్ బిజినెస్ హెడ్ అభిషేక్ వర్మ మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన అధ్యయనం మేరకు, కొత్త శ్రేణి పానసోనిక్ ఏసీలు అభివృద్ధి చేయబడ్డాయన్నారు. ఎయిర్ కండీషనర్లను అభివృద్ధి చేయడంలో 65 సంవత్సరాలకు పైగా నైపుణ్యంతో పానసోనిక్ కొత్త శ్రేణి ఏసీలు టెక్-ఎనేబుల్ గా ఉంటాయని వర్మ పేర్కొన్నారు.

## పార్టీలు మారననిచెప్పగలరా..

### వసంతను ప్రశ్నించిన సరణాల, అప్పిడి





**మైలవరం, మేజర్ న్యూస్ :** ఊసరవెల్లిలా పదేపదే పార్టీలు మారుతూ అభివృద్ధి జరగలేదని సీఎం జగన్, ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న వసంత కృష్ణ ప్రసాద్ 2024 తర్వాత తెలుగుదేశం పార్టీ నుండి మరో పార్టీలోకే మారన నీ చెప్పే దమ్ము ధైర్యం ఉందా అని వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సరణాలతిరుపతిరావు, నియోజకవర్గ పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. నాడు నేడు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు, హెల్త్ కేంద్రాల ద్వారా ఇంటింటికి వైద్య సేవలు ఉచితంగా మందులు పంపిణీ, జరుగుతుంటే దీన్ని చూస్తే అభివృద్ధి అనిపించడం లేదా అని కళ్ళుండి కబోదిల వసంత ఉన్నారని మండిపడ్డారు. చెరువులను రిజర్వాయర్లుగా చేయాలని చెప్పానని అంటున్నారని ఏనాడైనా ఆ చెరువులను పరిశీలించారా, అభివృద్ధి జరగలేదని ఇప్పుడు వసంత ఇప్పుడుఅంటున్నారని ఐదేళ్లు ఎమ్మెల్యే పదవి కోసమే ఉన్నారా, సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## దేశం పార్టీ ఆధ్వర్యంలో శంఖారావం

### సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి అందజేత



**కంచికచర్ల మార్చి 30 మేజర్ న్యూస్ :** టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమం జరిగింది. స్థానిక వసంత కాలనీ లో తెలుగుదేశం జనసేన నాయకులు కలిసి శనివారం సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న నందిగామ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్యతో పాటు విజయవాడ పార్లమెంట్ సభ్యులు శివనాథ్ నుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ,బూత్ కన్వీనర్ కేబుల్ ప్రసాద్,ఇమ్రాన్, జనసేన నాయకులు నాయన సతీష్,తోట ఓంకార్, తదితర టిడిపి జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్ల తొలగింపు



**మైలవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని అనుమతి లేని లే అవుట్లలోని రాళ్లను అధికారులు శనివారం తొలగించారు.

**కొనుగోలుదారుల్లో ఆందోళన**

మండలంలోని మైలవరం, పొందుగల గ్రామాలలో అనుమతి లేని లే అవుట్లలోని రాళ్లను అధికారులు నేడు తొలగించారు. దీంతో అక్కడ ప్లాట్ కొన్న లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయినా కొనుగోలు దారులు**

అక్రమ లేఅవుట్లు వేసినా అధికారులు పట్టించుకోలేదు. అనేక మంది ప్లాట్ కొన్న తర్వాత వచ్చి రాళ్లు తొలగిస్తున్నారు. దీంతో కొన్నవారంతా నష్టపోతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదు.

## అక్రమ మద్యం రవాణాను అరికట్టాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం రవాణాని పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా ఎక్సైజ్ ఎస్పీ ఆవులయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ పోలీస్ ఉన్నత అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో అక్రమ మద్యం రవాణాను పూర్తిగా అడ్డుకుంటామని మద్యం గొలుసు దుకాణాలను పూర్తిగా నిషేదిస్తామని, అందుకు ఇప్పటికే బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్సైజ్ జిల్లా ఎస్పీ ఆవులయ్య అన్నారు. జిల్లాలోని గుడివాడ మద్యం డిపో పరిధిలో 107 ప్రభుత్వ దుకాణాలు ఉండగా, జిల్లా పరిధిలో 123 ఉన్నాయన్నారు. జిల్లాలో అక్రమ మద్యం అమ్మకాలను అధిక ధరలకు మద్యం సీసాలను విక్రయించిన 15 మంది సేల్స్‌మేన్‌లపై చర్యలు తీసకున్నామన్నారు. నియోజకవర్గంలో కప్తానుపాలెం, కోడూరు, ఏలూరు జిల్లాలోని కైకలూరులో మద్యం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వాలంటీర్లను విధుల నుండి తొలగించామన్నారు. అక్రమ మద్యం రవాణా గొలుసు దుకాణాల నిర్వాహాణాదారులపై ప్రజలు పిర్యాదులు చేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆవులయ్య అన్నారు. ఈ సమావేశాన్ని ఆర్.ఓ సుబ్రహ్మణ్యం పర్యవేక్షించగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ విటివివి సత్యానారాయణ, అవనిగడ్డ సిఐ త్రినాధ్, ఎం.ఎల్ డిపో గుడివాడ సిఐ దుర్గారావు, కోడూరు, ఘంటశాల తహశీల్ధార్‌లు పాల్గోన్నారు.

## వంశీమోహన్‌కి బ్రహ్మరథం పట్టిన ఎనికేపాడు ప్రజలు



**గన్నవరం, మార్చి 30, మేజర్ న్యూస్ :** శనివారం గన్నవరం నియోజకవర్గం ఎనికేపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ అభ్యర్ధి వల్లభనేని వంశీ మోహన్‌కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు వందలాదియకరలు ఏలూరు కాలువక్రింద రెండవ పంటకు నీటి సదుపాయం కొరకు అక్కడ రైతులు వంశీ మోహన నీ గతంలో అడుగగా వెంటనే తన స్వంత నిధులతో మోటార్లు కొని ఏర్పాటు చేశారని, ఏలూరు కాలువకట్ట పై నిర్మించుకున్న ఇండ్లు రహదారి మిరు వేశారని ఇంటింటికీ హారతులు ఇచ్చి ఆస్విరదించరు. ఒక చిన్నా మహిళ రైతు తన కున్నా మేకపిల్లను ఇచ్చి గౌరవించింది. రామవరపాడు వెళ్లాలంటే మేము గతంలో రవిస్ కాలువ దాటాలంటే చాలా ఇబ్బందులు పడ్డామని ఆ వంతెన కూడా వంశీ మోహన్ ఏర్పాటు చేశారని అక్కడ ప్రజలు అన్నారు మి మేలు ఈ జన్మలో మార్చి పోమని అన్నారు. మిమ్ములను ఈ సారి కూడా గెలిపించు కుంటమని ఆస్విరదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, వైఎస్సార్ సీపీ నాయుకులు కొమ్మా కోట్లు, గన్నవరం, విజయవాడ రూరల్, బాపులపాడు జెడ్పీటీసీలు అన్నవరపు ఎలిజా బేత్ రాణి, కాకర్ల సువర్ణ రాజు, భవాని, ఎంపీపీలు విజయవాడ రూరల్, బాపులపాడు, ఉంగుటూరు, చెన్ను ప్రసన్నకుమారి, నగేష్, సరోజినీ, ఎనికెపాడు ఎంపీటీసీ గంగులు, వైఎస్సార్ సీపీ నాయకులు, వందలాది మంది మహిళలతో సహా కార్యకర్తలు ఎమ్మెల్యే వంశీ మోహన్ వెంట ఉన్నారు.

# ఫ్యాను గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించండి

## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



**నందిగామ, మార్చి 30, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 8వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను – ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం– డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం నాడు –నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## పోరాడి ధాన్యం బకాయిలు సాధించిన రైతాంగానికి జేజేలు



**గన్నవరం, మార్చి 30, మేజర్ న్యూస్ :** పోరాడి జిల్లాలో ధాన్యం బకాయిలు సాధించిన రైతాంగానికి జేజేలు తెలుపుతున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు, కౌలు రైతు సంఘం నాయకులు ఏసు దాసు చెప్పారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ జిల్లాలో 1.5 లక్షల మంది రైతులు, 2 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని తెలిపారు. వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, సిసిఆర్ కార్డుకు భూ యజమాని సంతకం తప్పనిసరి నిబంధన పెట్టడం వలన, కౌలు రైతులకు కార్డులు రావటం తగ్గి పోయిందని తెలిపారు. కార్డులు వచ్చిన వాటిలో కూడా బినామీ కార్డులు గణనీయంగా ఉంటున్నాయన్నారు. కార్డులు లేకపోవడం వలన బ్యాంకు రుణాలు, ఇన్పుట్ సబ్సిడీలు, పంటల భీమా, నష్టపరిహారాలు, చివరకు పంట అమ్ముకోవటానికి కూడా అవకాశం ఉండటం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, డీజిల్, పెట్రోల్ ధరలు పెరుగుదలతో, ట్రాక్టర్ కిరాయిలు, స్ప్రే యర్ల కిరాయిలు పెరగటంతో పంట పెట్టుబడులు పెరుగుతున్నాయనీ ఇది కాక అడిగినంత కౌలు కూడా చెల్లిం చాలన్నారు. ఇన్ని అవాంతరాల మధ్య ఎంతో చెమటోడ్చి పంట పండిస్తే ధాన్యం తొలిన 21 రోజులలో రైతుల ఖాతాలలో నగదు జమ చేస్తామన్న రాష్ట్రప్రభుత్వం 60 రోజులు దాటిన బకాయిలు విడుదల చేయలేదన్నారు. రైతు సం ఘం ఆధ్వర్యంలో విజయవాడ రాష్ట్ర సివిల్ సప్లై ఆఫీస్ వద్ద, మచిలీపట్నం జిల్లా సివిల్ సప్లై ఆఫీస్ వద్ద ధర్నా లు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తం గా 50 ఆర్బికే ల వద్ద ధర్నాలు, రాయబారాలు చేయటం జరిగిందని, ఇంకా అనేక ప్రాంతాలలో రైతులు స్వచ్ఛం దంగా కదిలి ఉద్యమాలు చేశారన్నారు. ఫలితంగా మార్చి 26న బకాయిలు విడుదల చేశారని వివరించారు. ఇంకా కాటా కూలి, ట్రాన్స్పోర్ట్ బకాయిలు రావలసి ఉన్నదని గత సంవత్సరం ట్రాన్స్పోర్ట్, హమాలి బకాయలు కూడా ఉన్నాయన్నారు. మౌచింగ్ తుఫాను వలన నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం రావలసి ఉన్నదన్నారు. వీటి కోసం ఇదే స్ఫూర్తితో ఉద్యమాలు చేసి సాధించుకోవలసి ఉన్నదని, పోరాడితే పోయేదేమీ లేదనీ బకాయిలు రాబట్టుకోవచ్చు అని చెప్పారు. కౌలురైతులకు, రైతులకు అండగా సంఘాలు ఎప్పుడు నిలబడతాయన్నారు.



**క్రికెట్ ఆడి యువతను ప్రోత్సహించిన ఆత్కూరు ఎస్ఐ**

**గన్నవరం, మార్చి 30, మేజర్ న్యూస్ :** గన్నవరం మండల పరిధిలోని చిన్న అవుటుపల్లిలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆత్కూరు ఎస్ ఐ పైడి బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. యువత అన్ని రంగాల్లో ముందుకు నడవాలని విద్యాసంవత్సరం ముగియడంతో చెడ్డ అల వాట్లకు దూరంగా ఉండి, సాంప్ర దాయ క్రీడల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. క్రీడల వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారని భవిష్యత్తులో క్రీడల వల్ల ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం కూడా ఉందని తెలిపారు.

## జిల్లాలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదాము కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరచిన గోదాము వద్ద ఏర్పాటు చేసిన సెక్యూరిటీ, గోదాముకు వేయబడిన తాళాలు, వాటి సీళ్లు కలెక్టర్ పరిశీలించారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాము తనిఖీ చేశామన్నారు. గోదాము వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించామన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గోదాములో ఈవీఎంలు చాలా జాగ్రత్తగా భద్రపరిచామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు వివిధ నియోజకవర్గాలకు తగిన భద్రతతో పంపడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడ విసి కె. వెంకటరమణ, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపర్నెంట్ దుర్గా కిషోర్, డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమనిబంధనలు తప్పక పాటించాలి



## ఎన్నికల రిటర్నింగ్ అధికారి గంగరాజు

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా అధికారులు విధులు నిర్వర్తించాలని ఎన్నికల అధికారి గంగ రాజు కోరారు మండల కేంద్రమైన తుళ్లూరులోని సాయిబాబా కళ్యాణ మండపంలో శనివారం వివిధ శాఖల అధికారులు వివిధ రాజకీయ పార్టీల నేతలు,సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని,ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి గురించి వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ టిడ్కో గృహాల పై ఉన్న రంగులను తొలగించాలని ఎన్నికల అధికారిని కోరారు.దీనిపై ఆర్వో స్పందిస్తూ,భారీ భవనాలపై రంగులను తొలగించడం సాధ్యం కాదని,ఈ విషయమై జిల్లా స్థాయిలో కలెక్టరు సమక్షంలో చర్చించడం జరిగిందని చెప్పారు.వెంకటపాలెం కు చెందిన అన్నారి జక్రయ్య మాట్లాడుతూ,ఓటరు జాబితాలో ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయన్న విషయం ఆర్వో దృష్టికి తీసుకు వచ్చారు.తగు చర్యలు తీసుకుంటామని, అలాంటి ఓట్లను తొలగిస్తామని చెప్పారు. వాలంటీర్లు, అంగన్వాడీ తదితరులు ఎన్నికల విధులు నిర్వహణపై ఏ విధంగా మెలగాలో ఎన్ని కల కమిషన్ సూచనలు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ తహశీల్దార్ సుధీర్, ఎంపీడీవో శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ స్టేడియం డీఎంకి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెస్తాం

## మొహమ్మద్ నసీర్, పెమ్మసాని చంద్రశేఖర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం బి.ఆర్ స్టేడియంలో పర్యటించి స్థానిక ప్రజల, క్రీడాకారుల సమస్యలను తెలుసుకున్న గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో, రాష్ట్రంలోనే 2 పెద్ద స్టేడియం అయిన బి.ఆర్ స్టేడియంని ఈ రోజు పర్యటించడం ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్తో కలిసి పర్యటించడం జరిగిందని ఇక్కడ ఉన్న వాకర్సని, క్రీడాకారులని,ప్రజలను ఆత్మీయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవటం జరిగిందని స్టేడియం పూర్తిగా అధ్వాన స్థితిలో చేరుకుందని నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోకుండా ఒక్క రూపాయి కూడా నిధులు ఖర్చు పెట్టకుండా ఈరోజు ఎన్నికలవేళ పది రోజులు ఉండగా ప్రజలను మభ్యపెట్టేందుకు పనులు మొదలు పెట్టాడని గుంటూరు నగర ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ స్టేడియం ఇలాంటి దయని స్థితిలో ఉండడానికి కారణం స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా, ప్రభుత్వ అధికారులేనని, బిల్డింగ్లు మరమ్మతులు లేక పెచ్చులుడి పడిపోయే స్థితికి చేరుకున్నాయని, కనీస వసుతులు లేవని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చినవెంటనే స్టేడియంని అంతర్జాతీయ ప్రమాణాలతో మెరుగుదిద్ది అభివృద్ధి చేస్తామని తెలియచేస్తారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఎస్ఐ, ఏఎస్ఐలను సత్కరించిన ఎస్పీ



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సివిల్ యస్ఐ శ్రీనివాస రావు, ఎఆర్ యస్ఐ సాంబశివరావు కు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆత్మీయ వీడ్కోలు పలికి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదని అదే సమయంలో ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుంద న్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావిం చాలన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంత , ఆర్ ఐలు శ్రీహరి రెడ్డి, బ్రహ్మానందం, డి. శ్రీనివాస రావు, స్వర్ణ లత, పోలీసు అసోసియేషన్ సభ్యులు మైల సాంబ శివరావు, హుస్సేన్, కరిముల్ల, లక్ష్మణ్, జానయ్య పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరిస్తా



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** చుట్టుగుంటలో ఎన్నోయేళ్ళ నుండి తిష్టవేసి ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి తెలిపారు. శనివారం 24వ డివిజన్ చుట్టుగుంట, ఏటి అగ్రహారం శాంతి నగర్ , కలెక్టర్ బంగ్లా ప్రాంతాల్లో గుంటూరు టీడీపీ ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి గల్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రభుత్వం వస్తే తాము అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. పలువురు ప్రజలు రోడ్డు విస్తరణ పేరుతో ఉన్న రోడ్డును ధ్వంసం చేసారన్ని సంవత్సరాలు తరబడి పనులు చేయకుండా కాలయాపన చేసారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రోడ్లు, డ్రైనేజ వ్యవస్థ పడకేసిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని హామీనిచ్చారు. అనేక చోట్ల అధికంగా కరెంట్ బిల్లులు వస్తున్నాయని, దీనిని కారణంగా చూపించి వచ్చే ప్రభుత్వ పథకాలను ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. టీడీపీ ప్రభుత్వంలో ఆంక్షలు లేని సంక్షేమాన్ని అమలు చేస్తామని ఇంకా 40రోజులు మాత్రమే మిగిలి ఉందని మాధవి ప్రజలకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజీవ్ ఆనంద్, ఆదక శ్రీను, కామినేని చంద్ర, నిమ్మగడ్డ ప్రమీల, గౌస్, బాబు, మహబుబున్నీసా, సాల్మాన్ రాజు, గాదిదపాటి కోటేశ్వరావు, కారంగి అనిల్, దాసరి జ్యోతి,ముత్తినేని రాజేష్, ఈరంటి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమేష్ చంద్ర 58వ జయంతికి నివాళులు



**తెనాలి, మేజర్ న్యూస్:** ఎస్పీగా ఉమేష్ చంద్ర సేవలు ఎనలేనివని యాక్ట్ వ్యవస్థాపకులు, ఎస్సీ,ఎస్టీ ఆఫీసర్స్ ఫోరమ్ కో-ఆర్డినేటర్ ఆళ్లమూడి ప్రభాకరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 58వ జయంతిని పురస్కరించుకుని చెంచుపేటలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ గా ఉన్న ఉమేష్ చంద్ర రాజకీయ నాయకులను మించి ప్రజలకు సేవ చేశారని చెప్పారు.ప్రజల పట్ల ఆయన చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు.కార్యక్రమంలో యాక్ట్ ప్రతినిధులు ఈపూరి ప్రేమ్ కుమార్,యల్లమాటి కరుణాకర్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే డీలర్ షిప్ రద్దు చేస్తాం



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పని చేస్తే వారిని తక్షణమే విధులు నుండి తొలగిస్తామని తుళ్లూరు తహసిల్దార్ సుధీర్ హెచ్చరించారు. శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో చౌక ధరల దుకాణదారుల డీలర్లకు ఎండియు ఆపరేటర్లకు ఎన్నికల నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాన్ని కలిగించారు. దీనిలో ప్రధానంగా సాధారణ ఎన్నికలలో ప్రచారంలో ప్రభుత్వ సంబంధిత చౌక ధరల దుకాణము లేదా ఎండీయు నామినీలు పాల్గొన్నట్లయితే తక్షణమే వాళ్ళ డీలర్ షిప్ ను రద్దు చేస్తామని ప్రభుత్వ విధులను తొలగిస్తామని హెచ్చరించారు. అధికారులు అప్రమత్తంతో పనిచేయాలని తాసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ సూర్యనారాయణ, సివిల్ సప్లై రెవిన్ ఇన్స్పెక్టర్ ఇంటూరి అనిల్ కుమార్, రెవిన్యూ సిబ్బంది, మండల రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వీడ్కోలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ మినిస్ట్రీయల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శనివారం పదవీ విరమణ వీడ్కోలు సభ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేరు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ప్రాజెక్టు కెవి సత్యవతి మేనేజర్ బీ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎస్వీఎస్ చలం, ప్రెసిడెంట్ దారా రాంబాబు, కార్యవర్గ సభ్యులతో అసిస్టెంట్ కమిషనర్ అనసూయ దేవిని అడిషనల్ అకౌంటెంట్ ప్రసాద్ని జ్ఞాపకాలతో శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అం దరూ వచ్చి పాల్గొని జయప్రదం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నిర్మల్ హృదయ్లో అన్నదానం



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు నగరం బ్రాడీపేట నిర్మల్ హృదయ్ లో శనివారం అ న్నదానం కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. గుంటూరు మండలం జొన్నల గడ్డ గ్రామానికి చెందిన మాకిరెడ్డి శివ కుమారి జ్ఞాపకార్థం కుమారుడు మాకిరెడ్డి తాతిరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇకపై తల్లి ఏడాది తల్లి జ్ఞాపకార్థంగా అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తాతిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ గ్రామ మాజీ ఉపసర్పంచ్గా వంగా నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో డొక్కా ప్రత్యేక పూజలు

**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని ప్రాంతమైన వెంకట పాలెం అనంతపురంలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గుంటూ రు పార్లమెంటరీ వైసీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ, మంత్రి, డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం ఆయన వెంకటేశ్వర స్వామికి సన్నిధికి చేరుకొని రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని డొక్కా మాణిక్య ప్రసాద్ పూజలు నిర్వహిస్తారు. దానిలో భాగంగా శనివారం దేవాలయంలో ప్రత్యేకంగా స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా అనంతవరం గ్రామంలో దేవదేవు డైన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నేతలు భోగినేని అప్పారావు, సుంకూరు శ్రీను నాయుడు, నాగేశ్వరావు, జమ్ముల శీను తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు తూర్పులో నసీర్, పెమ్మసాని రోడ్ షో



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని సంగడి గుంట, ఎల్ ఆర్ కాలనీ, ఐ పి డి కాలనీ, హుస్సేన్ నగర్ ప్రాంతాల్లో శనివారం ఎంపీ అభ్యర్థి పేమసాని చంద్రశేఖర్ , గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ రోడ్ షో నిర్వహించారు

ఈ సందర్బంగా నసీర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం వైసీపీ ప్రభుత్వం లో అభివృద్ధి కుంటూపడిందని నియోజకవర్గం ఎక్కడ అభివృద్ధి జరగలేదని స్థానిక శాసనసభ్యుడే నియోజకవర్గంని గంజాయి కాపిటల్ గా మార్చుడాని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీని గెలిపిచాలని మేమిద్దరం కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గం పై ప్రత్యక ద్రుష్టి సారించి అభివృద్ధి చేసి చూపుతామని తెలియచేసారు ఈ కార్యక్రమం లో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తాతయ్య



**నందిగామ, మార్చి 30, మేజర్ న్యూస్ :** మండలం లోని కొణతమాత్మకూరు గ్రామంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు,బూత్ కమిటీ సభ్యులతో కలిసి శ్రీరాం తాతయ్య గ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తెలియజేస్తూ అప్పుల భూమిలో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలు మంచి మనసుతో ఆలోచించి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీకి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మన్నే కళావతి, మేడా పద్మావతి, తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి), ఉప్పు కొండూరు గురు ప్రసాద్, జవ్వాజి భాస్కరరావు, బత్తిన రవి, చెరుకూరు హైమారావు, పల్లెపోగు ప్రభుదాస్, కేశగాని వెంకటేశ్వర్లు (వెంకన్న), మన్నేపల్లి వినయ్, గింజుపల్లి శ్రీనివాసరావు,చింతోటి సాంబశివరావు, మల్నీడి ప్రసాద్,నేలవేల్లి సిద్ధార్థ, కొంకపాక వెంకట నరసయ్య,జిల్లెళ్ళ రాధాకృష్ణ,దుండిగాల మనోజు,కొంగర శ్రీనివాసరావు,షేక్ రంజాన్,షేక్ జాన్ మియా, కిలారు సతీష్,తాళ్లూరు చిన్న నరసింహారావు, గండేపల్లి కోటేశ్వరావు, బంకా ఆదం, తదితర కొణతమాత్మకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు వైఎస్సార్ కాంగ్రెస్ అండదండ



### బాబు హయాంలో తీవ్ర అన్యాయం

### దేవాలయాల్లో అర్చకులకు ప్రతి నెలా రూ.5 వేల గౌరవ వేతనం

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా ఉన్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు, గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకట రమణారావు తన అనుచరులతో, దాదాపు 50 బ్రాహ్మణ కుటుంబాలతో శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజికవర్గానికి చంద్రబాబునాయుడు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. 2014, 2019 ఎన్నికలతోపాటు తాజాగా జరగబోతున్న ఎన్నికల్లో కూడా బ్రాహ్మణ సామాజికవర్గానికి ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో బ్రాహ్మణులకు అత్యంత గౌరవమర్యాదులు దక్కుతున్నాయని చెప్పారు. కోన రఘుపతిని డిప్యూటీ స్పీకర్ చేసిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. మల్లాది విష్ణు లాంటి నాయకులకు మంచి పదవులు ఇస్తున్న పార్టీ తమదని చెప్పారు. మరోవైపు తెలుగుదేశంపార్టీ బ్రాహ్మణులను నిలువునా మోసం చేస్తున్నదని పేర్కొన్నారు.

**పేదలందరికీ న్యాయం**

మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు కూడా వివిధ పథకాల ద్వారా ఈ అయిదేళ్లలో కోట్లాది రూపాయల లబ్ధి చేకూర్చారని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదలకు అండగా నిలిచే వ్యక్తి జగనన్న అని, ధనవంతుల పక్షాన నిలిచే వ్యక్తి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. చంద్రబాబు హయాంలో విజయవాడ నగరంలో పలు ఆలయాలను ఇష్టారాజ్యంగా కూల్చివేస్తే జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక వాటన్నింటిని పునర్నిర్మించారని అన్నారు. అంతేకాకుండా ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు అంతరాయం కలుగకుండా ఉండేందుకు ప్రతి నెలా అర్చకు లకు రూ.5వేలు గౌరవ వేతనంగా ఇస్తున్నారని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి నిరుపేద బ్రాహ్మణులకు సాయం అందిస్తున్నారన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కోన రఘుపతికి డెప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చి గౌరవించారని, మల్లాది విష్ణుకు ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ పదవి ఇచ్చారని గుర్తు చేశారు.

**జగనన్నకు అండగా నిలవాలి**

పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధంలో పేద వర్గాలంతా జగనన్నకు అండగా నిలవాలని మంత్రి విడదల రజిని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు డబ్బున్న వారిని చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే, జగనన్న డబ్బును కాకుండా గుణం చూసి నిరుపేదలకు కూడా ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని అన్నారు.

**బ్రాహ్మణ సామాజికవర్గానికి అన్యాయం చేసిన టీడీపీ**

తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు, గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకట రమణారావు అన్నారు. తాను 2014 నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని, తెలుగుదేశం పార్టీ 2014, 2019, 2024 ఎన్నికలలో ఒక్క సీటు కూడా బ్రాహ్మణులకు కేటాయించలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాను ఆత్మగౌరవం చంపుకొని ఆ పార్టీలో ఇమడలేక పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని వెల్లడంచారు.

**భారీగా చేరికలు**

తొలుత తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు, గుంటూరు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకట రమణారావుతో పాటు వివిధ వర్గాలకు చెందిన దాదాపు వందమంది ఉన్నారు. వారందరికీ మంత్రి విడదల రజిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బుద్ధా ఆంజనేయులు, అనఘా సుబ్రహ్మణ్యం, గన్నేపూడి రామలక్ష్మి, ఎల్లాప్రగడ వసుమతి, చింతపల్లి అనూరాధ, ముప్పాళ్ల రాజ్యలక్ష్మి, చిలువూరి లక్ష్మి, టి.తురియాదేవి, షేక్ సలీం తదితరులున్నారు.

## కుల ఉన్మాది చంద్రబాబు నాయుడు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా సింగన మల నియోజకవర్గం మాది కులానికి చెందిన వైయస్ఆర్‌సిపి అభ్యర్థి వీరాంజనేయులు పట్ల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుల ఉన్మాదాన్ని చూపారని వైయస్ఆర్ సిపి ఎస్.సి విభాగం ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాగళంలో భాగంగా రాయలసీమలో చంద్రబాబు మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్‌కి జగన్‌మోహన్‌రెడ్డి ఎం.ఎల్.ఎ సీటు ఇచ్చారని అవహేలనగా మాట్లాడిన తీరు, మాదిగల పట్ల, పేదల పట్ల చంద్రబాబుకు ఉన్న చులకన భావాన్ని యావత్ దళిత సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చంద్రబాబు విద్యార్థి దశ నుండి అనగారిన కులాల పట్ల చిన్నచూపు చూసేవాడని,తన సహచరులు చెప్పడం నిజమైందని ఇటువంటి చంద్రబాబును శంకరగిరిమాన్యాలకు పేదలు, దళితులు పంపే సమయం ఆసన్నమైందన్నారు. ఉన్నత విద్యావంతుడైన మాదిగ కులానికి చెందిన వీరాంజనేయులు పొట్టకూటి కోసం డ్రైవర్ వృత్తి చేయడం నేరమా.... పేద విద్యావంతులు, డ్రైవర్లు, చట్టసభల్లోనికి వెళ్ళకూడదా అని చంద్రబాబుని ప్రశ్నించారు.టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులను మాదిగ అని అవమానించిన చంద్రబాబు తీరుపై ఆయనకు మద్దతుగా ఉన్న కొన్ని దళిత సంఘాలు, చంద్రబాబు దళిత వ్యతిరేక విధానాలపై నోరు విప్పాలన్నారు. వయస్సు మళ్ళి వృద్ధాప్యంలో ఉన్న చంద్రబాబు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, అటువంటి వ్యక్తిని రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మన సమాధి మనమే త్రవ్వుకున్నట్లు అవుతుందని పెత్తందారి స్వభావం, పేదలంటే చులకనగా మాట్లాడే చంద్రబాబుకి ఓట్లుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## అవనిగడ్డ నడి ఒడ్డులో మంచినీటి కష్టాలా.....?



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని మండల జనసేన అధ్యక్షులు గుడివాక శేషబాబు అన్నారు. సింహాద్రి కాలనీ వాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతూ ఎం.ఎల్.ఎ సింహాద్రి కార్యాలయానికి వెళ్ళి వారి గోడు వినిపించినా స్పందించలేదని గుడివాక అన్నారు. శనివారం సింహాద్రి కాలనీ వాసులతో పాటు ఖాళీ బిందెలతో నిరసన తెలిపి మాట్లాడారు. పంచాయితీ అధికారులు తక్షణమే స్పందించకపోతే జనసేన పార్టీ తరుపున మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో మంచినీటి సమస్య ఏర్పడితే అధికారులు స్పందించలేదని జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న మంచినీటి కొరత లేకుండా జిల్లా కలెక్టర్ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినా.... అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం వారి పనితనానికి నిదర్శనం అన్నారు. తక్షణమే స్పందించి మరొక కొత్త బోరు వేయాలని, బోరు వేసే వరకు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు అందించే వరకు చర్యలు తీసుకోవాలని ఎం.పి.టి.సి మెంబర్ బొప్పణ బాణు డిమాండ్ చేశారు. త్రాగునీరు లేక అల్లాడిపోతున్నామని ఎం.ఎల్.ఎ సింహాద్రి కార్యాలయానికి వెళ్ళి మొరపెట్టుకున్న నేటి వరకు ఎవరూ స్పందించకపోవడం దారుణం అని, సమస్యలకు స్పందించని వైసిపి నాయకులు ఓట్లు అడగడానికి అర్హత లేదని ఎం.పి.టి.సి కటికల వసంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ, గుడివాక రామాంజనేయులు, రాజేష్, తుంగల నరేష్, లక్ష్మణ్‌లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అలరించిన భక్తిగానల లహరి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బ్రాడీపేట ఓంకార క్షేత్రంలో శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా స్వరరాగసుధ ఆధ్వర్యంలో శనివారం జరిగిన భక్తి గానలహరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకులు కె.వి. సాయిబాబాశర్మ, ఆర్.పి.యల్. నరసింహారావులు తమ గాత్రధారణలో పలు భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై రామకృష్ణ, తబలాపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నారాయణరావు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## అక్రమ ఇసుక రవాణాను సహించం - ఆర్డీఓ వాణి



చల్లపల్లి మేజర్ న్యూస్ : ఇసుక లేదా బుసక అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని బందరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి వాణి పేర్కొన్నారు. ఆమె శనివారం చల్లపల్లి మండలం నిమ్మగడ్డ రేవును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎడ్లబండిల తో రేవు నుండి ఇసుక మరియు బుసకను తరలించడం సైతం శిక్షార్హమేనని పేర్కొన్నారు. ష్ణాజిల్లా కలెక్టర్ మరియు డిఆర్వో ఆదేశానుసారం ఇసుక, బుసక, నల్లమట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆయా గ్రామాల స్థాయి లోను మరియు మండల స్థాయిలోను ప్రత్యేక నిఘాటీంలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆయాటీంలలోని వారు అప్రమత్తంగా వుంటూ అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. తాను డివిజన్లోని ప్రతి రేవు వద్దకు ఆకస్మిక పర్యటనలను నిర్వహిస్తామనివివరించారు.

## లంకా సూర్యనారాయణకు ధర్మజ్యోతి పురస్కార ప్రధానం




గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై స్వధర్మ సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం అన్నమయ్య గ్రంథాలయం వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణను ధర్మజ్యోతి పురస్కారంతో సత్కార సభ జరిగింది. సభకు సంస్థ అధ్యక్షులు కొర్రపాటి రామారావు అధ్యక్షత వహించారు. అతిధులుగా రాష్ట్ర శాసనసభ పూర్వ ఉపసభాపతి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణయ్య, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సంస్థ కార్యదర్శి తూనుగుంట్ల సుందరరామయ్య తదితరులు పాల్గొని లంకా సూర్యనారాయణను ధర్మజ్యోతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. నగరంలోని పలు ఆధ్యాత్మిక, కళా సేవాసంస్థలు, ప్రముఖులు సూర్యనారా యణను సన్మానించారు.

# ఈవీఎంల వినియోగంపై అవగాహన ఉండాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు ఈవిఎంల వినియోగంపై సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, అందుకు తగిన శిక్షణ అందిస్తున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి ఈవిఎంల నిర్వహణపై డెమో ఈవిఎంల ద్వారా అందిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ %ఆ% ఆర్ఓ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవిఎంలు, వివి ప్యాట్ ల పని తీరుపై సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. ప్రధానం గా ఈవిఎంలు, వివి ప్యాట్లు కమిషనింగ్, పోల్ సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారం చేసేలా సిద్ధమవ్వలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల రోజు ఈవిఎంల్లో ఏ సమస్య ఎదురైనా తక్షణం పరిష్కారం చేసేలా శిక్షణ పొందాలని, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు కూడా తగిన శిక్షణ తీసుకోవాలన్నారు. అలాగే ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈవిఎంల పనితీరుతో పాటుగా ఎన్నికల నిర్వహణలో అవసరమయ్యే పిఓ డైరీ, 17సి, వివిధ రకాల ఫారాల గూర్చి సమగ్రంగా తెలుసుకొని ఉండాలని పేర్కొన్నా రు. శిక్షణలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, సెక్టోరల్ అధికారి శ్రీధర్, మేనేజర్ ఎస్.ఎన్. ప్రసాద్, సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పంచ శిలేష్టికా న్యాస పూర్వకముగా శంకుస్థాపన కార్యక్రమం



జగ్గయ్యపేట, మార్చి 30, మేజర్ న్యూస్ : శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠమ్ జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి ఆదేశానుసారము శ్రీ కాంచీ కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాన్తి బ్రహ్మశ్రీ లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి వారి ఆగమ, వైదిక పర్యవేక్షణలో ఉదయం 9:35 నిమిషాలకు పాలేటి ఒడ్డున వేంచేసి ఉన్న అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (మఠం శివాల యం) పునర్నిర్మాణ పంచ శిలేష్టికా న్యాస పూర్వక ముగా శంకుస్థాపన కార్యక్రమం వైభవోపేతముగా జరిగినది. తెల్లవారుఝామున నుం డే గణపతి పూజా, పుణ్యాహవాచ నమ్, రక్షాబంధనమ్, దీక్షాధారణ, అగ్నిప్రతిష్ఠ, నందాది హోమములు, పంచాయతన హోమ కార్యక్రమాలలో నీలిశెట్టి శ్రీనివాస్ దంపతులు , గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు. శంకుస్థాపనలో వాడే శంకులు, నందా భద్రా జయ పూర్ణ కూర్మ అనే పంచ శిలలకు భక్తులందరూ స్వయంగా పంచామృతములచే అభిషేకం చేసుకు న్నారు. తదుపరి సుముహూర్తానికి ముందుగా గర్తన్యాసం, 96 రకములైన సుగంధ ద్రవ్యములచే గర్తన్యాసము పంచలోహములు, నవరత్నములచే రత్నన్యాసము చేసి సుముహూర్తానికి పంచ శిలేష్టికా న్యాసము శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం దేవాలయ నిర్మాణ విషయమై సిద్ధాన్తి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియపరిచారు. ఇట్టి దేవాలయ నిర్మాణానికి భక్తులందరూ ఇతోధికంగా ధన సహాయము చేయాలని దేవాలయ కమిటీ విజ్ఞప్తి చేసారు.

# వాలంటీర్లపై విషం చిమ్ముతున్న విపక్షాలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని విపక్షాలకు తెలిసిపోయిందని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే వాలం టీర్లు ఫించన్ ఇవ్వడానికి వీల్లేదంటూ పదే పదే ఇటు కోర్టులో అటు ఎలక్షన్ కమిషన్‌కు పిటీషన్ల మీద పిటీషన్లు పెట్టారని విమర్శించారు. అవ్వాతా తలు, వితంతువులు, దివ్యాంగులను ఇక్కట్లకు గురిచేసే ఈ విపరీత పోకడలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారనీ.. రానున్న ఎన్నికల్లో వారి డిపా జిట్లు గల్లంతు చేసే రీతిలో ఓడించి తగిన గుణపా ఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనీ.. ఆయన హెచ్చరించారు. బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాం పు కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సమాజ సేవ చేసేందుకు స్వచ్ఛం దంగా ముందుకొచ్చిన సేవకులు వాలంటీర్లని తెలి పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆలోచన లు, ఆశయాలకు అనుగుణంగా వాలంటీర్లు కరోనా సమయంలో అందించిన సేవలు అందరికీ తెలిసిం దేనని ఆయన గుర్తు చేశారు. గతంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు పొందాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణం చేయాల్సి వచ్చేదన్నారు. కేవలం పచ్చ చొక్కా ధరించిన వారికి లేదా ఇంటిపై పచ్చ జెండా ఎగరేసిన వారికి మాత్రమే లబ్ధి చేకూరేదని ఆరోపించారు. వాలంటీర్ వ్యవస్థ ఏర్పడిన తర్వాత ప్రజలకు ఆ ఇబ్బంది తొలగిపోయిందని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా.. అవినీతికి తావు లేకుండా.. పారదర్శకంగా.. అర్హతే ప్రామాణికంగా.. వాలంటీర్లే స్వయంగా ఇంటికొచ్చి మరీ మేలు చేస్తున్న వాతావరణం రాష్ట్రం మొత్తం నెలకొని ఉన్నట్లు చెప్పారు. మరోవైపు గతంలో వృద్ధులు, దివ్యాంగులు ఫించన్ కోసం రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగే లా తిరగడంతో పాటు గంటల తరబడి ఎండలో, వానలో నిలబడాల్సి వచ్చేదనీ.. వాలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత ఆ దుస్థితి లేదని ఆయన వివరిం చారు. తెల్లవారక ముందే తలుపు తట్టి మరీ వాలం టీర్లు ఫించన్ అందిస్తున్నట్లు చెప్పారు. అంతటి విశిష్టమైన సేవలు అందిస్తున్న వాలంటీ ర్లపై చంద్రబాబు అండ్ కో మొదటి నుంచి విషం చిమ్ముతూనే ఉన్నారని లేళ్ళ అప్పిరెడ్డి విమర్శించారు. నిరాధారమైన వార్తలతో నిందలు మోపుతూనే ఉన్నారని మండిప డ్డారు. ఈ నేపథ్యంలోనే చం ద్రబాబు ఏజెంట్ కుహనా మేథావి ముసు గులో ఎలక్షన్ కమిషన్‌కి పిటీషన్ పెట్టి వాలంటీర్లు ఫించన్ ఇవ్వకుండా చేశారన్నారు. అయితే దీని వలన ఎవరికి నష్టమో ప్రజలు ఆలోచన చేయాల న్నారు. ఈ చర్య వలన వాలంటీర్లకు వచ్చే నష్టమే మీ లేదనీ.. కానీ మన అవ్వాతాతలు, వితంతువు లు, దివ్యాంగులు మాత్రం ఖచ్చితంగా ఇబ్బంది పడతారనీ ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో విజ్ఞులైన ప్రజలతో పాటు ప్రజాస్వామ్య వాదులు సైతం ఆలోచన చేయాలనీ.. దీనిపై నిరసన గళం విప్పాలనీ.. లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్చు శ్రీనివాసరావు, దళిత మేథావి ముత్యం, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, షేక్ రబ్బాని తదితరులు పాల్గొన్నారు.




## నందివాడ మండల పరిధిలో ముమ్మరంగ వాహనా తనిఖీలు చేపట్టిన ఎస్సై ఎన్.చంటిబాబు

నందివాడ మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుట్టగుంట బుడమేరు వంతెన దగ్గర రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నందివాడ పోలీసులు శనివారం ఆకస్మిక తనిఖీలను ముమ్మరంచేశారు.ఈ వాహనాల తనిఖీల్లో భాగంగా కుదరవల్లి వారధి చెక్ పోస్ట్ వద్ద ఆధారాలు లేని 2,21000 రూపాయలను సీజ్ చేసినట్లు ఎస్సై చంటిబాబు తెలిపారు. వాహనాల తనిఖిల్లో వస్తువులు గాని నగదు గాని పట్టుబడితే వాటికి సరైన ఆధారాలు చూపించాలని లేనియెడల వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై చంటిబాబు ఈ సందర్భంగా తెలిపారు.

# క్రీస్తు బోధనలు ఆచరణీయం



**సువార్త సందేశాన్ని చేరవేస్తూ రన్ ఫర్ జీసస్**

**క్రైస్తవ ఆధ్యాత్మిక ర్యాలీకి హాజరవడం నా అదృష్టం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**గుంటూరులో వేడుకగా రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏసు ప్రభువు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పట్టణంలో శనివారం రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మార్కెట్ సెంటర్ లోని వెస్ట్ ప్యారిష్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్, పట్టాభిపురం రోడ్డు నుంచి బృందావన్ గార్డెన్స్, ఎన్టీఆర్ స్టేడయం, లక్ష్మీపురం రోడ్డు మీదుగా నార్త్ ప్యారిష్ చర్చి వరకు కొనసాగింది. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మంత్రి విడదల రజిని కూడా హాజరయ్యారు. అనంతరం నార్త్ ప్యారిష్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ క్రైస్తవ ఆధ్యాత్మిక ర్యాలీకి హాజరుకావడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. సువార్త సందేశాన్ని చేరవేస్తూ రన్ ఫర్ జీసెస్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నీతికోసం హింసను అనుభవించిన వారిదే దేవుని రాజ్యం అని క్రీస్తు బోధించారని తెలిపారు. శాంతి, సహనం, ఆదర్శవంతమైన జీవనం.. వీటన్నింటిని ప్రభువు ప్రజలకు నేర్పారని పేర్కొన్నారు. క్రీస్తు మార్గంలో పయనిస్తే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో గుంటూరులోని క్యాథలిక్, ప్రొటెస్టెంట్స్ కు చెందిన మత పెద్దలు, పాస్టర్లు, బిషప్‌లు, క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హిందూ ధర్మానికి ప్రతీక హనుమంతుడు



**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**మారుతీనగర్ ఆంజినేయస్వామి ఆలయం సందర్శనం, ప్రత్యేక పూజలు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** హనుమంతుడు హిందూ ధర్మానికి ప్రతీక అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు మారుతీనగర్‌లోని ఆంజినేయస్వామి ఆలయానికి మంత్రి శనివారం వెళ్లారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ హిందువులు ఎలా ఉండాలి..? ధర్మాన్ని ఎలా రక్షించాలి.. లాంటి విషయాలు ఆంజినేయుడి ద్వారా ఈ ప్రపంచానికి అర్థమయ్యాయని చెప్పారు. రక్షకుడిగా, విజయప్రదాతగా హనుమంతుడిని ప్రజలంతా కొలుస్తారని తెలిపారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయమర్యాదలతో మంత్రిని సత్కరించారు. ఆమె వెంట స్థానిక కార్పొరేటర్ మార్కెట్ బాబు, ఆలయ కమిటీ అధ్యక్షుడు ధూళిపాళ్ల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు షఫి, పిల్లుట్ల మోహనరావు, హనుమంతురావు, వెంకటేశ్వర్లు, చంద్ర, బూత్ కన్వీనర్లు రవి, స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





**నందిగామ, మార్చి 30, మేజర్ న్యూస్:** పట్టణంలోని అనాసాగరంలో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ట- ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గత ఐదు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు అనాసాగరం గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్య ఉపాధి అవకాశాలు కోసమే కాదు..

## యూనివర్సిటీ న్యూస్ ఎడిటర్ డా.రమాదేవి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** విద్య అనేది కేవలం ఉపాధి అవకాశాలు కోసమే కాదు, జివించడానికి కావలసిన విధంగా తీర్చిదిద్దటమే భాధ్యత అని యూనివర్సిటీ న్యూస్ ఎడిటర్ డా శిష్టా రమాదేవి పాణి పేర్కొన్నారు. భారతదేశంలో ఉన్నత విద్య అనే అంశం పై నిర్వహించిన అతిధి ఉపన్యాస కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. ఈ వ్యవస్థలో మనం ఎలాంటి ముఖ్య పాత్ర పోషిస్తున్నాము అనే విషయం పై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రతి కోర్సుకు ప్రాధాన్యత వుంటుందని, కొత్త కోర్సులు అందుబాటులో కి వచ్చినంత మాత్రాన పాత కోర్సులకు నష్టం ఉండదన్నారు. దేశంలోని యాభై వేల కళాశాలలు, పదకొండు వందల విశ్వవిద్యాలయాలు మధ్య ఇండియా యూనివర్సిటీస్ అసోసియేషన్ వారధిగా పనిచేస్తోందని చెప్పారు. ఏఐయూ దేశంలోని విశ్వవిద్యాలయాలకు గొడుగు లాంటిదని వివరించారు. తొలుత డా శిష్టా రమాదేవి పాని ని రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు సత్కరించి జ్ఞాపిక ను అందచేశారు. డా మాధురి సమన్వయకర్త గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, పలువురు ఆచార్యులు, సహా ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

# బార్ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు



**రానున్న ఎన్నికల్లో కూటమి ఓటమికి కీలక మలుపు**

**ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి**

**విజేతలను ఘనంగా సత్కరించిన లేళ్ళ అప్పిరెడ్డి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఏకమైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని అడ్డుకోలేవని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అందుకు గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ప్రకటించారు. రానున్న ఎన్నికల్లో కూటమి ఘోర ఓటమికి ఇది తొలి మెట్టుగా ఆయన అభివర్ణించారు. గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన కాసు వెంకటరెడ్డి, ఇతర పదవుల్లో గెలిచిన న్యాయవాదులు, వైసీపీ జిల్లా లీగల్ సెల్ నాయకులు శనివారం ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలను లేళ్ళ అప్పిరెడ్డి ఘనంగా సత్కరించారు. వారి గెలుపుకు విశేష కృషి చేసిన న్యాయవాదులను, లీగల్ సెల్ నేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలోనే గుంటూరు బార్ అసోసియేషన్‌కు ఒక ఘనమైన చరిత్ర ఉందన్నారు. అటువంటి బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రతిసారీ ప్రతిష్టాత్మకమేనని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలతో పాటు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలన్నీ ఓవైపు జత కట్టి జరిపిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కేవలం ఒంటరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మద్ధతుతో సాధించిన ఈ గెలుపు రానున్న ఎన్నికల్లో కూటమి ఓటమికి కీలక మలుపు అని వ్యాఖ్యానించారు. కుట్రలు, కుతంత్రాలతో ఏకమైన వారి ఎత్తులను చిత్తు చేసి న్యాయాన్ని గెలిపించిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ చేసిన మేలును న్యాయవాదులు ఎలాగైతే గుర్తుంచుకుని బార్ ఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారో.. అదే విధంగా అన్ని వర్గాల ప్రజలు కూడా తాము పొందిన ప్రయోజనాలు, ఇంకా తాము పొందబోయే లబ్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడిం చారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసీపీకి సంపూర్ణంగా మద్దతు పలుకుతున్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. జగనన్న బస్సు యాత్రకు లభిస్తున్న అనూహ్య స్పందనే అందుకు నిదర్శనమని ఆయన వివరించారు. దేశంలోనే తాను మంచి చేశానని భావిస్తేనే తనకు ఓటు వేయమని అడుగుతున్న మొట్టమొదటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ఆయన కొనియాడారు. కులం, మతం, ప్రాంతం, ఆఖరికి పార్టీలు కూడా చూడకుండా అర్హతే ప్రామాణికంగా వైయస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే వైసీపీ అభ్యర్థుల గెలుపుకు పునాది రాళ్ళు అని ఆయన వ్యాఖ్యానించారు. న్యాయవాదులు ఇచ్చిన తీర్పును స్ఫూర్తిగా తీసుకుని వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యే వరకు విరామమెరుగక మొక్కవోని దీక్షతో ముందుకు సాగాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు పోలూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కాసు వెంకటరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గౌరీశంకర్, లైబ్రరీ సెక్రటరీ పల్లె నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అంకమ్మరావు, యామినీ, బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మారెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు సీడీ భగవాన్, అబ్రహాం లింకన్, సయ్యద్ బాబు, జాన్సీ, మారెళ్ళ రేవతి, మంజుల, వరదాయని, శ్యామల, సోని, అనూష, వెంకటరమణ, మొండితోక శ్రీను, బాబు, కొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ అధికారులు, సూపర్ వైజర్ల తో జాయింట్ కలెక్టర్ సమీక్ష



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గంలోని 286 మంది బూత్ లెవెల్ అధికారులు, 28 మంది సూపర్ వైజర్లు, 25 మంది సెక్టార్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని, ఎటువం టి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు తాత్కాలిక పార్టీ ఆఫీసులు తెరవకుండా చూడాలని, ఎవరైనా అనుమతులు లేకుండా తాత్కాలిక పార్టీ ఆఫీసులు ప్రారంభించి నట్లయితే, తక్షణమే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలని ఆదేశించారు.. ప్రతి బిఎల్ఓ దగ్గర రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, వారి సెక్టార్ అధికారులు దగ్గరలోని పోలీస్ స్టేషన్ వివరాల సమాచారం అందుబా టులో ఉంచుకోవాలని తెలిపారు. బి ఎల్ ఓ లు. ఎటువంటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని, ఏ రాజకీయ నాయకుల, ఏ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా గ్రూపులలో మెంబరు గా కూడా ఉండకూడదని తెలియజేశారు. ఓటర్ల జాబితా పై పూర్తి సమాచారం మరియు తేదీ జనవరి 22,2024న తుది జాబితా ప్రచురణ తర్వాత జరిగిన చేర్పులు, తొలగింపులు మరియు మార్పులపై సమగ్రంగా అవగాహన ఉండాలని, 85 సంవత్సరాలు పైబడిన వారు, ఓటర్ల జాబితాలో మార్క్ చేసిన దివ్యాంగుల వివరాలు రిటర్నింగ్ అధికారి వారికి సమర్పించాలని తెలియజేశారు. బూత్ లెవెల్ గ్రూప్స్ ద్వారా ఓటర్లకు నైతిక ఓటింగ్ పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. తదుపరి పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు వ్యాఖ్యలపై భగ్గుమన్న దళితులు, డ్రైవర్లు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నిరుపేద కుటుంబానికి చెందిన ట్రక్కు డ్రైవర్, దళితుడైన శింగనమల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరాంజనేయులును ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై దళిత లోకం భగ్గుమంది. దళిత ద్వేషి చంద్రబాబు అంటూ ధ్వజమెత్తింది. తక్షణమే చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. చంద్రబాబు వ్యాఖ్యలను ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యస్సీ సెల్ ఆధ్వర్యంలో శనివారం లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పలువురు దళితులు, డ్రైవర్లు చంద్రబాబుకు వ్యతిరేకంగా చేసిన నినాదాలతో స్థానికంగా హోరెత్తింది. ఈ సందర్భంగా వైసీపీ యస్సీ సెల్ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ, పేదలు, దళితులంటే చంద్రబాబుకు మొదటి నుంచి అలుసేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ వారిని హేళన చేస్తూ మాట్లాడడం ఆయనకు పరిపాటిగా మారిందని మండిపడ్డారు. తాను సీఎంగా ఉన్న సమయంలోనే ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా... అంటూ బహిరంగ సభలోనే బాహాటంగా అవహేళన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మరో సందర్భంలో తోకలు కత్తిరిస్తానంటూ బీసీలను బెదిరించి తన కులోన్మాదం చాటుకున్నారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలంటే బాబు దృష్టిలో వారు కేవలం తమకు ఓట్లు వేసి, అగ్రకుల దురహంకారుల అడుగులకు మడుగులొత్తే వారు మాత్రమేనని దేవానంద్ విరుచుకుపడ్డారు. తాజాగా శింగనమల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరాంజనేయులును ఘోరంగా అవమానించడం ద్వారా పేదలు, కార్మికులు, డ్రైవర్లు, దళితులు ఎన్నికల్లో పోటీకి పనికిరారనే రీతిలో కించపరచడం పట్ల ఆయన కన్నెర్ర చేశారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి కష్టపడి ఎమ్మే బీఈడీ చేసిన వీరాంజనేయులు కుటుంబ పోషణ కోసం ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తున్నారని తెలిపారు. ధనబలం, కులబలం లేని వీరాంజనేయులుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న సంపూర్ణ విశ్వాసం, ప్రజాసేవ చేయాలనే తలంపు, నిజాయితీ, నిబద్ధతను గుర్తించి శింగనమల టికెట్ ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సముచితంగా గౌరవించారని కొనియాడారు. కష్టపడి రాజకీయాల్లో పైకొచ్చిన జగన్ వంటి నేతలకు మాత్రమే సామాన్యులు, దళితుల గురించి సవ్యంగా ఆలోచన చేసే గుణం ఉంటుందని ఆయన స్పష్టం చేసారు. వెన్నుపోటు రాజకీయాలతో సీఎం కుర్చీ ఎక్కిన చంద్రబాబుకు ఎన్ని జన్మలెత్తినా ఆ జ్ఞానం వంటబట్టదని తేల్చి చెప్పారు. 40 ఏళ్ళ రాజకీయం, 14 ఏళ్ళు సీఎంగా పనిచేసిన చంద్రబాబు తన హయాంలో నిరుద్యోగాన్ని పెంచి పోషించినందునే ఎందరో నిరుపేద దళిత బిడ్డలు ఉన్నత చదువులు చదివి కూడా టిప్పర్ డ్రైవర్లుగా, కూలీలుగా మారిపోయారని ఆయన ఆరోపించారు. ఇప్పుడా పరిస్థితిని తన హయాంలో జగన్ చక్కగా సరిదిద్ది యస్సీలను అన్ని రంగాలలో బలోపేతం చేస్తున్నట్లు దేవానంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూపాటి వంశీ, బూసి రాజలత, బోడపాటి కిషోర్, గనిక జాన్సీ, మేకా రవి, మాదాసు కిరణ్, ఆలా కిరణ్, ప్రభు, మాదాసు భాగ్యారావు, దాసు, మోహన్, అరుణ్, ప్రసన్న,సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మకోట గ్రామంలో అక్రమ మద్యం స్వాధీనం



రెంటచింతల మేజర్ న్యూస్ : మండలంలోని తుమ్మకోట గ్రామం లో గురజాల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, నర్సరావుపేట డిటి ఎఫ్, ఎక్సైజ్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా నిర్వహించిన దాడుల లో ఓ వ్యక్తి నుంచి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు గురజాల ఎన్ఫోర్స్మెం ట్ సీఐ వెంకట రమణ శనివారం తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ సూపరిం టెం డెంట్ నర్సరావుపేట వారి ఆదేశాల మేరకు ఈ దాడులు చేపట్టామన్నారు. గ్రామానికి చెందిన వి. వెంకట సైదేశ్వరరావు తన నివాసంలో అక్రమంగా మద్యం విక్రయిస్తూ ఉండగా అతనిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి డ్యూటీ పెయిడ్ 180 ఎంఎల్ మద్యం బాటిళ్లు 35, నాన్ డ్యూటీ పెయిడ్ 180 ఎంఎల్ మద్యం బాటిళ్లు 15, 90 ఎంఎల్ మద్యం బాటిళ్లు 23 స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి గురజాల కోర్టులో హాజరు పరచి రిమాండ్కు పంపించినట్లు తెలిపారు.

# రెంటచింతలలో పోలీసుల కవాతు ఏర్పాటు చేసిన ఎస్ఐ నారాయణ రెడ్డి



రెంటచింతల మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ఏఏ రెంటచింతల రెంటాల మిట్టుగుడిపాడు మంచికల్లు గ్రామాల్లోశనివారం తర్వాత నిర్వహించారు. స్థానిక ఎస్సై నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సిఆర్పీఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు పురవీధుల్లో కవాతు నిర్వహించారు. మే 13వ తేదీ జరగనున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్సై నారాయణరెడ్డి కోరారు. ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలను పోలీసు దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నారాయణరెడ్డి పేర్కొన్నారు.

# వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడి గా పూజల రామయ్య



రెంటచింతల మేజర్ న్యూస్ : వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పల్నాడు జిల్లా రెంటచింతల మండల నీకి చెందిన పూజల రామయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు శుక్రవారం నియామక పత్రాన్ని ఆయ నకు అందజేశారు. ఈ సందర్భంగా పూజల రామయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. బీసీలకు అత్యధిక ప్రాధా న్యం ఇచ్చింది వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీయేనన్నారు. బీసీల సంక్షేమానికి ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. అలాగే పదవి రావడానికి సహకరించిన పిన్నెల్లి వెంకటరా మిరెడ్డికి, ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సచివాలయ కన్వీనర్ మోర్తల ఉమా మహేశ్వర్ రెడ్డి , వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి నవులూరి భాస్కర్ రెడ్డి, బీసీ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పులో నూతన ఫ్రూట్ కాంప్లెక్స్ నిర్మిస్తాం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్యా బ్యూరో : ఎన్నికల ప్రచార కార్యక్రమం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లాలాపేట ప్రాంతంలోని ఫ్రూట్ మార్కెట్ వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంఎల్ఏ అభ్యర్థి మొహ మ్మద్ నసీర్ అన్నారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగ రంలో చిరు పండ్ల వ్యాపారస్తులు సరైన వసతులు లేక ఇబందులకు గురవు తున్నారని వ్యాపారాలు చేసుకోవడానికి సరైన షాపులు లేక రోడ్లపై వ్యాపారం సాగిస్తున్నారని ఇక్కడ స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ముస్తఫా 10 సంవత్సరాలుగా ఇటు వైపు కన్నెత్తి చూసింది లేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పండ్ల వ్యాపారస్తులకు ఫ్రూట్ కాంప్లెక్స్ నిర్మిస్తామని తెలియచేసారు

# ముస్లింలకు అండగా ఉంటా

గుంటూరు, మేజర్ న్యూస్ : ముస్లిం సోదరులకు అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా పెమ్మసాని చూసుకుంటారు అనే ధైర్యం కల్పిస్తానని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని స్థానిక పొన్నూరు రోడ్లో గల లాల్ తలాబ్ మసీదులో జరిగిన రోజా విరమణ కార్యక్రమంలో పెమ్మసాని శనివారం పాల్గొన్నారు. మసీద్ మౌలానాలతో కలిసి నమాజ్ లో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి రోజా విరమణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు పాటించే నియమ నిబంధనలు మానవాళికి మార్గదర్శకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి మహమ్మద్ నసీర్ అహ్మద్ కూడా పాల్గొన్నారు